"ఏమిటో చూడండర్రా పిల్లలూ! ఆ ముసలావిడేదో అంటున్నది. వస్తున్నాను. ఇటు వంటే చేసుకోనా, ఆవిడకి వస్తానులే వత్తనా— మార్గధారి సంత..." ఏదో చిన్నగా గొణుగుడు తప్పఇంక సరిగా వినపడలేదు కాంతం గొంతు వనజకి.

# అది గౌరవించేవయసా?

## కె. భారతి



"ఏం కావాలి బామ్మా, చంపుకు తింటావు ఏదో ఒకటి అంటూ" అన్నగారి పెద్దకొడుకు శ్రీహరి కంఠం వినబడింది విసుగ్గా.

'ఏమిటి వీళ్ళకింత విసుగు ఆవిడంటే, పొద్దున్న వచ్చినప్పటి నుండి చూస్తోంది' ఇంక ఆగలేక గబ గబ తల్లి ఉన్న మూల గదివైపుకి వెళ్ళింది వనజ.

"సర్లే, మాకు తెలుసులే. నువ్వేం చెప్పక్కర్లేదు." హరి ఏదో కాగితం చేత్తో మడుస్తూ నిర్లక్ష్యంగా అంటున్నాడు బామ్మతో. 'వెధవ. పద్నాలుగేళ్ళన్నా లేవు, డెబ్భైఏళ్ళ ముసలావిడను అవమానించడమా!' వనజకు ఉక్రోషం వచ్చింది. "నువ్వెళ్ళు హరీ" అని "ఏమిటమ్మా, ఏంకావాలి" తల్లిని మెల్లగా అడిగింది.

"కాదే అమ్మాయీ, కొంతం పంచదార తెప్పించాలనుకుంది. తెస్తారుట్రా అని అడుగుతున్నాలే. మళ్ళీ రేపు కాఫీల కిబ్బంది కదూ..."

"మాకు లేకపోయినా, నీ కేదుండం మానంతే, నీ బాధ అదేగ." హరి అందుకున్నాడు. "అయ్యో, అయ్యో మాశావే తల్లీ. ఎంతెంత మాట లంటున్నాడో. నా కోసమటే, అందరికీ అవసరమే కాదూ."

"నాకు తెలుసులే..." హరి ఇంకా ఏదో అనబోతున్నాడు. వనజ కీసారి కోపం వచ్చింది. "నీకేం తెలుసురా. నీ ముఖం. వేలెడున్నావో లేదో పెద్దావిడని అంతలేసి మాట లంటావా. వెళ్ళిక్కడ నుండి" కసిరింది గట్టిగా.

"రెండ్రోజులు పోనీ నీకే తెలుస్తుందిలే" గొణుగుతూ విసురుగా అక్కడి నుండి వెళ్ళిపోయాడు హరి.

"ఇదే వరుస అనుకో తల్లీ! నోటమాట రానీరు. ఇలా విదిలించి కొడతారు. ఇంట్లో పెద్ద ముండా కూతుర్ని ఉన్నప్పుడు మంచీ చెడ్డా చెప్పకుండా ఎలా ఉండగలను చెప్పు, ఇదంతా నా ఖర్మలే. ఇంత వయసు వచ్చే వరకు బతికుండకూడదే తల్లీ! పిల్లల్ని పెంచి పెద్దజేసి, వివరి జీవితాలు వారివయ్యాక, పెద్దవాళ్ళు చచ్చిపోవాలే అమ్మా..." ఆవిడ కొంగుతో కళ్ళు వత్తుకుంది. వనజకి దుఃఖం ముంచుకొచ్చింది. "ఊరుకో అమ్మా. నువ్వేం బాధపడకు. అన్నయ్యతో చెప్పి వాడి పొగరణుస్తాను." అంది.

ముసలావిడ ఉలిక్కి పడింది. కంగారుగా కూతురి చేతులు పట్టుకుని "అంత పని మాత్రం చేయకమ్మా, విశ్వంతో ఈ మాట లేమీ అనవని ఒట్టు వెయ్యి తల్లీ" అంది.

"ఏమిటమ్మా అంత కంగారు పడతావూ? వెధవను రెండు వేస్తాడు అంతే కదా! వెయ్యనీ, ఇకనుండైనా బుద్ధి తెచ్చుకుంటాడు."

"అయ్యో, నీకు తెలియదు తల్లీ, ఎంత రాద్ధాంతమౌతుందో! ఒకసారిలాగే పిల్లలు ఏదో వాగారని మీ అన్నయ్య వాళ్ళని కొడితే, మీ వదిన ఏడుపు, రాగాలు, 'మీ అమ్మ మాటలు విని వాళ్ళని కొడతారా. వాళ్ళెంత విసిగి పోయి అన్నారో మీకేం తెలుసునని' అంటూ. అమ్మాయ్ నేను వాళ్ళను విసిగిస్తానుట. అసలు మీ వదిన మాటలవల్లే పిల్లలింత పెచ్చుపెరిగి పోయింది. ఇంత చూడు, మీ అన్నయ్య నా మీద కూడా విసుక్కుని అన్నం కూడా తినకుండా బయటికి పోయి ఎప్పుడో రాత్రికి వచ్చాడు. వద్దమ్మా, వాడికెందుకా బాధ నావల్ల. ఈ మాత్రం శాంతి కూడా లేకుండా పోతుంది నాకు. పోనీలే కుర్ర వెధవలు ఏదో అంటూనే ఉంటారు."

అమ్మకెంత క్షమాగుణం, 'నోరు ముయ్యరా వెధవా' అని అదిలించక —

వాడన్న మాటలు సహించి వాణ్ని క్షమించేస్తోంది.

* * *

సాయంత్రం కాఫీల దగ్గర మెల్లిగా మాట విత్తుకుంది కాంతం; "ఏమిటి వనజా, మీ అమ్మగారు అంటున్నారు ప్రొద్దుట?"

"ఆఁ ఏంలేదొదినా, పంచదార తేవాలని జ్ఞాపకం చేసింది, అంతే. శ్రీహరి కస్సుమన్నాడు!"

"వనజా, ఎల్లా చెబుతున్నానని ఏమీ అనుకోకు. మీ అమ్మైనా, మా అమ్మైనా ఒకటే. పెద్దతనం వచ్చిందా; తిని హాయిగా 'కృష్ణారామా' అనుకుంటూ కూర్చోక ఆవిడ కెందుకొచ్చిన తాపత్రయం చెప్పు. ప్రతీ విషయం ఆవిడకే కావాలి. షీలని 'స్నానం చేసావా, జడేసుకున్నావా, బడికి వేళౌతోందం'టూ ఒకటే సతాయిస్తే..."

"షీలెవరొదినా ?!" మధ్యలోనే అడిగింది వనజ.

"అదే మన సుశీలే వనజా. నువ్వు రెండు సంవత్సరాలయ్యింది కదూ ఇటు వచ్చి, ఎక్కడో ఉత్తరాదిన ఉన్నావు. ఏమిటో, ఏడాది కోసారి వస్తే వచ్చావు దూరాభారం..."

"ఇంతకీ పేరెప్పుడు మార్చుకుందీ..."

"ఈ ఏడాదే, కాలేజీలో చేరాక. దాని స్నేహితు లందరూ 'సుషీలా, సుషీలా' అని పిలుస్తుంటే 'షీల' అని మార్చుకుందిట. పోనీ, పేరు కేమిటి చెప్పు. చిన్నపిల్ల, నల్గురిలో తిరిగే టప్పుడు కావాలని తగ్గట్టు ఫేషన బట్టి మారుతారు. వయసులో పిల్లలు ఫేషన్లొద్దంటే, విలా వింటారు చెప్పు దాని కీవిడ ఎంత గొడవ చేసిందని "బామ్మా, నవ్విప్పటి నుండి షీలా అనే పిలు" వందనీ, 'షీలా, ఏమిటే షలానూ-పీలానూ. షీల కర్థ మేమిటో చెప్పసలు, నాకు తెలియ కడుగుతాను. బంగారం లాంటి సుశీల అన్న పేరుని అంత దరిద్రంగా మారుస్తారటే, ఎవరైనా వింటే నవ్విపోతారు.' అంటూ సణుగుడు మొదలెట్టింది. దీని కందుకనే అఫిణ్ణి చూస్తే కోపం. స్వంత తల్లిదండ్రు లంటేనే పిల్లలీ రోజుల్లో మాట వినరు- ప్రతి దానికి అంక్షలు పెడితే వినుక్కోరా మరి."

'నిజమేనేమో' అనిపించింది వనజకు. 'పోనీ అమ్మ కెందుకు ప్రతి విషయం- వదిన చెప్పినట్టు కృష్ణారామా అంటూ కూర్చోక' అనికూడా అనిపించింది.

"ఏమిటో, ఈ వెధవ గొడవతో కాఫీ ఇవ్వనేలేదు. తీసుకో చల్లారి పోతుంది. చిప్పాడగా ఉన్నదే మాకు." వదిన గొంతులోని నిష్ఠూరతకు మనసు చివుక్కుమంది వనజకు.

కాఫీ త్రాగుతుంటే మళ్ళీ విత్తుకుంది కాంతం. "ఒక విషయం కాదనుకో. ప్రతిది ఆవిడకే కావాలి. 'లేవండ్రా-ఇంకా లేవలేదేం, త్వరగా స్నానాలు చేయండరా- కళాయి పోతుంది. బజారుకెళ్ళి కూరలు తెచ్చారా, సరుకులు తెచ్చారా; చదువుకోండ్రా- పరీక్షలొస్తే కష్టం. స్కూలుకి టైమయ్యింది- ఇంక పొండ్రా' అంటూ ఇలా అన్ని విషయాల్లోనూ పదే పదే సతాయిస్తే ఎంతకని ఎవరు భరించగలరు చెప్పు మన పెద్దవాళ్ళకే ఒకే విషయం ఒకటికి రెండుసార్లు చెబితే విసుగేస్తుంది కదా! ఇంక పిల్లలు- అందులో ఈ కాలం వాళ్ళు మాట వింటారా? మీ కెందుకమ్మా ఊరుకోండి అంటే ఈవిడ వినదు; వాళ్ళూ ఏదో అనకామానరు. ఇదేగోల అనుకో రోజూ ఈ ఇంట్లో. అయ్యో, అదేమిటలా ఆగిపోయావు, కాఫీ తాగేయ్. ఉప్మా తిందువు."

కాఫీ గ్లాసు క్రిందపెట్టి, ఉప్మాప్లేటు అందుకుంటూ "పోనీలే వదినా, పెద్దతనం కద, ఛాదస్తం ఎక్కువవుతుంది." అందప్పటి కెలాగో.

"పెద్దావిడనే విలా గోసర్దుకుపోతున్నాం; కానీ ఎంతకని ?!-... ఉష్ ...మీ అన్నయ్య వచ్చినట్టుంది. ఆ విషయం ఇంక ఎత్తకు" అడపడుచుని హెచ్చరించి మంచినీళ్ళ గ్లాసుతో భర్త కోసం హాలులోకి వెళ్ళింది కాంతం.

ఉప్మా తింటూ ఆలోచిస్తోంది వనజ- 'అమ్మకీ, వదినకీ కూడా అన్నయ్య బాధపడకూడదనే ఉంది ఈ విషయంలో. కానీ వీళ్ళలో వీళ్ళకే సామరస్యం లేకుండా పోయింది. అమ్మ ఏదో ఒకటి వీళ్ళకి చెబుతూ ఉంటుంది, వీళ్ళకి విసుగు. ఎక్కడుంది లోపం ... ఏమైనా అమ్మకి చెప్పాలి- ప్రతివిషయం కల్పించుకో వద్దని' నిశ్చయించుకొంది చివరకు.

* * *

ఆ మరునాటి వరకూ తల్లినీ విషయంలో కదపడానికి వీల్లేకపోయింది వనజకు. అన్నయ్య ఆఫీసుకు, పిల్లలు స్కూళ్ళకు, కాలేజీలకు వెళ్ళి; వదినగారు నిద్రపోయిన్న సమయంలో వనజ మెల్లిగా తల్లి దగ్గరకు చేరింది. నిద్ర పట్టక పోయినా పడుంటాల్సిన ముసలావిడ కూతుర్ని చూస్తూనే "ఏం తల్లీ, పడుకోలే" అంటూ లేచింది. ఆ కబురూ, ఈ కబురూ చెప్పుకున్నాక వనజ మెల్లిగా తల్లిని అడిగింది. "అమ్మా, ఏమనుకోకపోతే ఒకటడగాలనుకుంటున్నాను. బాధ్యతలు చూసుకోవడానికి అన్నయ్య, వదిన ఉన్నారు కదా! హాయిగా వేళకింత తిని 'కృష్ణారామా' అనుకుంటూ కూర్చోక నీ కెందుకమ్మా ఈ తాపత్రయం? వాళ్ళకి ప్రతి విషయం పదే పదే చెబుతుంటే విసుగురాదా, నువ్వే ఆలోచించమ్మా..."

ముసలామె మొదట కూతురి మాటలకు నిర్ఘాంతపోయింది. "నువ్వూ అలాగే అంటున్నావా తల్లీ, అనమ్మా అను... అందరిచేతా చివాట్లుతినే వయసిది- అందర్నీ విసిగించే ముసలితనమే ఇగ... అన్నవే..." ముసలావిడ కంఠం ఆవేదనగా పలికింది.

(44వ పేజీ చూడండి)

## గూనికి శస్త్రచికిత్స

వెన్నెముకలో ఏర్పడే వంపును తొలగించడానికి పశ్చిమ జర్మనీలో ఒక డాక్టరు కొత్తరకం ఆపరేషన్ విధానాన్ని కనుగొన్నారు. ఈ ఆపరేషన్ కేసుయొక్క తీవ్రతను బట్టి 40 నిమిషాల నుండి ఆరుగంటలు పట్టవచ్చు. ఈ ఆపరేషన్‌లో ఒక ప్రత్యేక సాధనాన్ని వుపయోగించి వెన్నెముక స్థానాన్ని సరిచేస్తారు. ఈ ఆపరేషను క్రిందివైపు నుండి కాక పై వైపు నుండి ప్రారంభిస్తారు అందువలన యిది తక్కువ ప్రమాదకరంగా వుంటుంది. ఆపరేషను అయిన తరువాత రోగి చిటారుగా నడవవచ్చును. ఇటీవల పశ్చిమ జర్మనీలో జరిగిన ఒక సెమినార్‌లో యీ ఆపరేషను విధానాన్ని ప్రదర్శించారు.

జె. ఆర్. డి; కె. వి. టి. ఎస్. కొత్తపల్లి

మీరెలా ఉంటారు? సవర్ణలో హీరోయిన్‌లా ఉంటారా?

నేనా! హ! ఆలా ఉంటే ఇక్కడెందుకుంటాను. ఏ విజయనిర్మల దర్శకత్వం కిందో ఏ ఏ. ఎన్. ఆర్. పక్కనో, నోనో— (వారు మనవరాలి వయసు వాళ్ళలో నటిస్తుంటే నేనెందుకు అంత పయి వయసులో నటిస్తాను!) ఏ రజనీకాంత్ పక్కనో వేషం కట్టి మీ ప్రాణాలు తోడుతూ ఉందును! అప్పుడు మీరెలా ఉంటారనియిలా అడిగేవారా? నో— అబ్బ! మీరేం సోపు వాడుతారండీ? మీరా సినిమాలో ప్రతి వేషం పోశారు?! ప్రాణం తీశారు! అంటూ ఆడిపోసుకుందురు!

జి. ఎమ్. ఎస్. పెనుమంట్ర

కొందరు సంసారాలు పచ్చగా ఉంటే చూడలేరు. వాళ్ళు చెడిపోతే సంబరపడతారు....

సహజమే కదా యీ అసూయ!! ముఖ్యంగా ఆడవారికీ!

పి. ఎమ్. ఎస్. ఏటికొప్పాక

ఆడది మగవాడికి జీతం లేని మనిషి అయితే మగవాడు ఆడదానికి డబ్బు తయారు చేసే కర్మాగారం అంటాను.

అనండి—అనండి మీరేమన్నా చెల్లుతుంది! జీతం బత్తెం లేని పని మనిషి అన్న మాట నిజమే. కాని డబ్బు సంపాదించే కర్మాగారం మగవాడు అవక తప్పడు, ఆడది సంతానం కనే యంత్రం అనుకుంటే!

మగవాడి భవిష్యత్తును పాడు చేసినది ఆడదే అంటాను.

తీరి కూర్చుని తోడు కావాలని ఆడదాన్ని— ఎందుకండీ పక్కేసుక తీసి యీవిని చేయమని కోరాట్ట!!.... ఎడారిలాంటి జీవితమే— భవిష్యత్తు అనుకుంటే మీ జీవితంలోకి ఆడదాన్ని రానివ్వకండి!

జె. బి. ఆర్. మొలగవల్లి

సృష్టిలో భగవంతుడు ప్రతివ్యక్తికీ గర్వించ కలిగే అపూర్వత్వాన్ని, కృంగిపోగల ఒకబాధని యిస్తాడు ఎందుకు అక్కయ్యా?

ఒళ్ళు దగ్గరెట్టుకుని మసలమని— చెప్పక చెప్తున్నాడన్నమాట—ఆ భగవంతుడు.

# ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఆర్. ఏ. బొంబాయి

పద్మశ్రీ బిరుదు అంటే అర్థం ఏమిటి? డక్టరేట్?

అది సర్, రావు బహద్దర్ వగైరాలు బ్రిటిష్ ప్రభుత్వం యిచ్చినట్లు మన పూర్వపు కాంగ్రెసు ప్రభుత్వం ప్రత్యేక ఘనతలు కల వ్యక్తులకు ప్రదానం చేసేది. జనతా వారు దాన్ని తోసి రాజన్నారు-మరీ ఫ్యూడల్‌గా వున్నాయని. మళ్ళీ ఇప్పుడు 'జనతా కాంగ్రెస్' కాంగ్రెస్ జనతా సంకర సమరం జరుగుతోంది. కనుక ఎవ్వరు కొత్త బిరుదులు యిస్తారేమో చూడాలి. ఏ కాలంలోనైనా ఏ అధికారవర్గానికైనా ఆశ్రితపక్షపాతం మామూలే. దానికి కొంత మార్గం వుండాలికదా—వాటిలో ఈ బిరుద ప్రదానం ఒకటి. పద్మశ్రీ ప్రభుత్వం యిచ్చేది. డాక్టరేట్ కూడా అలాంటిదే-వోసిలో ఏదైనా విశ్వవిద్యాలయం యిస్తే అదే కష్టపడి ఏళ్లేళ్ల పరిశోధన తరువాత థీసిస్ మీద యిచ్చేది డాక్టరేట్. పాపం అందుకే వాళ్ళు మరిచిపోకుండా చివర పి. హెచ్. డి. అని వేసుకోవాలి. లేకపోతే వాళ్లని పట్టా కూడా వోసి అనుకునే ప్రమాదం వుంది. [తమిళనాడులో స్వీట్ యిస్తే పక్కనే చిన్న ప్లేటులో నా పెంచాడు కారంబూంది ఇస్తారు. దానికి వోసి అని అనడం రివాజు. దీనికి దిల్లీ వైద్యుడు— అంచేత వోసి అంటే ఫ్రీ అనే అర్థం.

పి. బి. ఆర్ పాలకుర్తి

ప్రేమకు పెళ్లికి మధ్యగల సంబంధం ఏమిటి?

పెళ్లికి దారితీస్తే — ప్రేమ స్త్రీలది. పెళ్లి తప్పించుకో గలిగితే— ప్రేమ పురుషులది. కాని ఏం లాభం? పెళ్లి ప్రేమా ఇష్టం వున్నా లేకున్నా నాణెనికి రెండు వైపులై కూర్చుంటాయి ఎవరికైనా.

యు. యు. వి. ఎమ్మిగనూరు

ప్రేమలాంటి పవిత్రమైన వస్తువు యీ లోకంలో మరొకటి లేదా?

లేకేం? వుంది డబ్బు. అది ఎలా సంపాదించినా దానిపై ఎలా సంపాదించినదీ రాసి వుండదు కనుక పవిత్రమైనదిగానే భావించబడుతుంది.

నీవును జయించినవాడు వీరుడు. మరి నేనును జయించినవాడు?

పరమ వీరుడ అందాం. ఐ, మి, మైసెల్ఫ్ అన్న మాటలు విన్నప్పుడల్లా నాకు మదర్ విలియమ్ జ్ఞాపకం వస్తుంది. పుట్ ఐ ది డాంకీ లేటర్ అనేవారు ఐ అనో మైసెల్ఫ్ అనో ఏదైనా చెప్పడం ప్రారంభిస్తే ఫలానావారమా. నేనా సరైనదిగాని నేనూ సో అండ్ వి అనడం, మంచి ఇంగ్లీషు కాదనేవారు. అందు బ్రిటిష్ రాణి 'హడా నా భర్తా, నేనూ' అంటుందేగాని, రాణి అయినా నేనూ నా భర్తా! అనదట!

డి. వి. ఎస్. కె ఎల్ గుంటూరు

రామాయణం విషవృక్షమా? కల్పవృక్షమా?

చూసే దృష్టిమీద ఆధారపడి ఉంటుంది— విషమో అమృతమయమో.

ప్యాయిలాబ్‌లో వంటగది పడకగది ఎందుకున్నట్టు?

వెళ్లినవాళ్లు— వండుకోందుకు. పడుకోందుకు. [మనలో మనమాట— ఎందుకున్నాయనుకున్నారేమిటి? జయమాలిని వేటూరి పాటకి ఆడుతూంటే విలను చూసి ఆనందిస్తూంటే— ఎత్తుక పోబడిన నాయిక ఏడుస్తూ వంట చేస్తూ ఉంటుందనుకోలేదు కద! హీరో కూడా విలనుతో కనిపిస్తుంటే—మరీ బాగుంటుందని పిస్తోంది నాకు!]

వెంకట్—ఉరవకొండ

ఈనాడు డబ్బు ఒక భీషణరూపం దాల్చి సమాజాన్ని గ్రసించి వేస్తోంది. ఈ రోగానికి చికిత్స జరగనంతకాలం పాపం స్త్రీ ఎలా తప్పించుకొని బయటపడగలదు?

ఏమిటో గోల? అర్థం అయి చావడంలేదు స్వామీ. డబ్బు భీషణరూపం దాల్చడం, గ్రసించి వేయడం సరే—స్త్రీ తప్పించుకోడం ఎక్కడికి? కొంపతీసి స్త్రీ సమాజంలో ఓ భాగం కాదనుకోడం లేదు కద!

"ఛ... ఛ... అందుకొక్కాదమ్మా ..." కంగారు పడింది వనజ, తల్లి నొచ్చుకొందని.

"ఉండమ్మా నన్ను మాట్లాడనీ. నాకు తెలుసే తల్లీ! నీ వయసులో నా లాంటి ముసలి వాళ్ళను చూస్తే జుగుప్స, అసహ్యం. వాళ్ళేం మాట్లాడినా విసుగు, వాళ్ళతో మాట్లాడాలంటే చిరాకు. అవును... నన్ను చెప్పనీ- ఇది మీ తప్పు కాదే అమ్మా ఆ


## అది గౌరవించే వయసా?

(7వ పేజీ తరువాయి)

వయసుది. కానీ ఈ ముసలితన మన్నది అందరికీ తప్పనిసరి అని- ఈ వయసులో బాధ అందరికీ ఇంతేనని ఎందుకాలోచించరే. ఇన్నాళ్ళూ మీ అందరికోసం నేను చేసిన చాకిరీ అంతా మర్చిపోయారు. లేచి ఒకళ్ళకు చేయలేని ఇప్పటిస్థితిలో అందరికీ చులకనేనే అమ్మా! మొన్నటి వరకూ వంట కూడా చేసేవదాన్ని కానూ! నా వంట తగలేసినట్లుందని పిల్లలు కూడా విసుక్కోవడంతో మీ వదినకు తప్పింది కాదు. అమ్మాయిలా పెద్దతనం; త్వరత్వరగా ఏలా చేయగలను చెప్పు కళ్ళు సరిగ్గా ఆనవు. పోపు వేగిందో, లేదో తెలియదు— పైగా మతి మరుపు. ఉప్పు, చింతపండు వేశానో లేదో మరచి పోవడం. మరేం చెయ్యనమ్మా, వంట తగలేసినట్లే ఉంటుంది. పోనీ చేతనైనసాయం

చేద్దామంటే 'నా పని నేను చేసుకుంటాను; మీరు అడ్డం రాకపోతే అంతే చాలు' అని విదిలిస్తుంది మీ వదిన. నాకు మాత్రం పిచ్చిగా లేదా అమ్మా, తిని కూచోడం. చేసిన చేయికి పని లేకపోతే ఏం తోస్తుంది చెప్పు. ఇదంతా నా ఖర్మలే తల్లీ. ఇంత కాలం బతికుండడమే మహా పాపం అనుకో" ఇంక ముసలావిడకి గొంతు పూడిపోయి మాట రాలేదు. కొంగుతో కళ్ళొత్తుకుంటూ కూర్చుంది.

తల్లి మాటలు విని వనజ తెల్లబోయింది. రెండు సంవత్సరాల్లో ఎంత మార్పు వచ్చింది ఇంట్లో. అప్పుడు ఆయన, తనూ వచ్చినప్పుడు— అమ్మ అల్లుడికిష్టమైనవి వండి పెడుతుంటే- అమ్మ ప్రేమతో, వదిన హాస్యంతో, అన్నయ్య అభిమానంతో, పిల్లల ఆత్మీయతతో ఎంత సందడిగా సరదాగా గడిచిపోయింది. ఏదో ఆఫీసులో ఇన్‌స్పెక్షన్ ఉండి ఆయన రాకపోవడం మంచిదేయింది ఈ పరిస్థితుల్లో. అమ్మకి ఓపిక తగ్గేటప్పటికి అందరి అసహనం బయట పడింది. తనే చేయవలసి వచ్చేటప్పటికి వదినకు చిరాకులు, పరాకులు ఎక్కువయ్యాయి... వనజ ఆలోచనల్ని తెంపుతూ ముసలావిడ అందుకుంది. "ఏమిటోనే అమ్మా; ఇన్నాళ్ళకి నా మనసు విప్పి చెప్పుకునేందుకు నువ్వు దొరికావు. లేకపోతే నా నోటికి తాళమే అనుకో. మొన్న నూకాళ్ళగా హరి, ఏ విషయం మాట్లాడబోయినా అలా విసిరికొట్టడమే. ఆ సుశీలకి- అప్పట్లో పేరు మార్చుకుందేవ్ పీటల్ దాని ముఖం కాదూ— ఏదవ పేషన్లు నీకెన్నా - దానికీ, ఆ హరిగాడికి నా పొడే గిట్టదు. చిన్నవాళ్ళిద్దరూ కాసేపు నా దగ్గరున్నా ఓర్వలేరు, అయినా వాళ్ళ చదువుల్లో పడ్డారుగా, వాళ్ళ చదువులూ, వాళ్ళ ఆటలూ, ఈ ముసలిదాని కబుర్లేం నచ్చుతాయని. దానికి నేనేమీ అననమ్మా. మీ వదిన మాత్రం, పెద్దదాన్ని ఉన్నానా— కాస్త మంచీ, చెడ్డా చెబితే దాని సొమ్మేం పోయింది. ఏ విషయం చెప్పదు. ఒకవేళ నేనే అడిగినా విసుగు. అమ్మాయీ, నాకు తెలీకడుగుతాను నేను బొమ్మనటే — ఓ మూల మాటా మంతీ లేకుండా పడి ఉండడానికి. నేనూ మొన్నటివరకు ఈ బాధ్యతలు మోసిన దాన్నేకానూ. ఏం నాతో చెబితే అరిగిపోతుందా? మంచి విషయాలైతే విని సంతోషిస్తాను. ఏమైనా క్లిష్ట పరిస్థితిల్లో నాకు తోచిన సలహానూ ఇస్తాను. నేను అనుభవమున్న దాన్నే కానీ కూచిని కాదు కదా! పోనీ నేనేం సలహా ఇవ్వలేక పోయినా, నా సలహా పాటించక పోయినా కష్టం సుఖం అయిన వాళ్ళతో కాక ఎవరితో చెప్పుకుంటారే. ఓపిక ఉడిగే టప్పటికి నేను పరాయిదాన్నయి పోయానా?! ఆ విశ్వం గాడైతే ఏమైనా మంచి విషయాలు రెండు ముక్కలు రాస్తుంటాడు—అదైనా విని సంతోషించడానికి. మీ వదినేమో వేళకంత మింగుడు పెట్టినంతప్పనే మనిషి మన్నావన్న గుర్తింపే ఉండదు. అప్పనే అమ్మాయీ తిండి ఒక్కటేనా బ్రతుక్కి కావలసింది. ఏ వయసు వాళ్ళకైనా ఆత్మీయుల ఆదరాభిమానాలు కావాలే— ఆదరాభిమానాలు. ఇంకంతకంటే ఈ వయసులో కోరేదేముంది?! నాకేముందమ్మా సినిమాలు చూడగలనా, పుస్తకాలు చదవగలనా? ఎంతసేపూ కృష్ణా, రామా అనుకోడానికి నేనేమైనా యోగినటే. తలుచుకున్నప్పుడు దేవుణ్ణి తలుచుకున్నా కాస్త ఇతర విషయాలు కూడా తెలుసుకోవాలని నాకు మాత్రం ఉండదూ. గుళ్ళో పురాణ కాలక్షేపం జరుగుతుంటే పక్కింటి సుందరమ్మ సాయంతో వెళ్ళి వస్తాను. ఆ నాలుగు రోజులూ హాయిగా ఉంటుందనుకో. నా కోసం అస్తమానూ పురాణాలెలా వస్తాయ్. చదువుకుందామంటే కళ్ళావ్



### రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్యాలయాన్కి నచ్చి వారి రచన అందజేస్తున్నప్పుడు వాటిలోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.


హస్తప్రయోగము - నపుంసకత్వము

సెక్సుహాస్పటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు

(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P

గవర్నరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ-2 (A.P)

మఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84

యూకాన్



పేలు,చుండ్రు నివారిణి.

అన్నిషాపులలోదొరకును

మాన్‌ఫార్మా విజయవాడ-2 VTS

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు 17


## అది గౌరవించే వయస్సా?

కదా. చెవుడు కూడావస్తే వాళ్ళ విధి లింపులూ వినబడవు. ఏమిటి తల్లీ నా సోదితో నిన్ను విసిగిస్తున్నానా'' ముసలావిడ కాస్త ఆగింది.

''లేదమ్మా. లేదు'' అది వనజ ఉలికిపాటుగా. తల్లి సుదీర్ఘమైన మాటల్లో తన మామగారే గుర్తుకొచ్చారు వనజకి. తల్లి లేకపోవడం వల్ల ఉన్న ఒక్క కొడుకుని గారంగా పెంచి పెద్దచేసి తమ దగ్గరే ఉంటున్న మామగారి మనోవ్యథలా అనిపించాయి తల్లి మాటలు తన వయసుకు సహజమనుకున్న అదిరిపాటు, విసుగు నేరాలై తన్ని భయపెడుతున్నాయి. ముసలివాళ్ళు ఇంత వ్యథ ననుభవిస్తారా? కృష్ణా రామా అనుకోక తన కెందుకివన్నీ —అని తనూ మామగార్ని విసుక్కుంది అనేక సార్లు. విసుక్కుంది అనుకున్నట్లుగా అంతవరకూ సంసార బాధ్యత మోసిన వీళ్ళు హఠాత్తుగా వైరాగ్యమెలా పొందగలరు. ఈ విసిగిన జీవితంలో ఏమన్నా పొందుతారో, అదీలేదో. అబ్బ ఆ వయసు ఎంత దుర్భరం...

''వనజా, వనజా'' వదినగారి పిలుపు వినబడింది.

''వెళ్ళమ్మా మీ వదిన లేచినట్టుంది. ఏదో సరదాగా నాల్రోజులు ఉందామని వచ్చిన దానవు ఇవేం మనసుకు పట్టించుకోకు. నీకూ అనవసరపు బాధ. అన్నట్లు— అల్లుడెప్పుడొస్తాడనా వూ''— మామూలు ధోరణిలో పడ్డ తల్లికేసి జాలిగా చూసింది వనజ.

* * *

ఆ తర్వాత ఎక్కువ సమయం తల్లి దగ్గరే గడపసాగింది వనజ. ఏ కబుర్లు చెబుతూనో, ఏ పుస్తకమో చదివి వినిపిస్తూనో తల్లి ఆనందమైన ముఖాన్ని చూస్తుంటే వనజ కెంతో తృప్తి కలిగింది. తన మామగార్ని కూడా చేతనైనంత సంతోష పెట్టాలిలాగే అని నిశ్చయించుకుంది. తల్లి కాళ్ళు పడుతున్నప్పుడు, కాళ్ళకి నూనె మర్దన చేస్తున్నప్పుడు తన తల్లి సేవలో మామగార్కి తను చేయవలసిన సేవాధర్మాన్ని జ్ఞాపకం చేసుకుంది. మామగారికి తను మంచి మనసుతో సేవ చేస్తే తన తల్లిక్కడ సుఖపడుతుందేమో

### రష్యా టెలివిషన్‌లో కథాకళి నృత్యం

ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న కథాకళి నృత్య సంస్థ అంతర్జాతీయ కేంద్రం మాస్కోలో నృత్య ప్రదర్శన ఇచ్చింది ఈ నృత్య ప్రదర్శన తొలి భాగంలో కథాకళి నృత్య పద్ధతుల గురించి, యీ నృత్యంలోని ముద్రలు, అభినయాల గురించి ప్రేక్షకులకు వివరించడం జరిగింది ద్వితీయ భాగంలో, రామాయణం ప్రాతిపదికగా రూపొందించిన 'తోరణాయుధం' నృత్య నాటకాన్ని ప్రేక్షకులు తిలకించారు. ఈ సందర్భంగా సోవియట్ సంగీత నృత్య సంస్థలు 'కథాకళి' నృత్య రీతి గురించి సవివరంగా తెలియజేసే కరపత్రాలను ప్రచురించారు ఈనృత్య ప్రదర్శనను వీడియో టేప్ మీద రికార్డు చేయడం జరిగింది త్వరలోనే దీనిని సోవియట్ టెలివిజన్‌లో ప్రదర్శిస్తారు.

అని ఏదో నమ్మకం కలిగింది వనజకు.

రెండు రోజులు మామూలుగా గడిచిపోయాయి. మూడోరోజు రాత్రి భోజనాల దగ్గర—

విశ్వం ఇంకా ఇంటికి రాలేదు. పిల్లలకి, అత్తగారికి భోజనం వడ్డిస్తూ వనజని కూడా పిలిచింది కాంతం. ''వద్దొదినా నేను తర్వాత తింటాలే'' అందామె.

''మీ అన్నయ్య వచ్చేటప్పటికి ఆలస్యం కావచ్చు. మేం ఇద్దరం తింటాంలే, నువ్వు పిల్లలతో తినేయ్'' అంది కాంతం. 'సరే' నంటూ కూర్చుంది వనజ.

తర్వాత కొంచం సేపటికి కాంతం పిల్లలకి పులుసు వేస్తోంది ముసలావిడ ''నాకొంచెం పులుసేయ్'' అంది. దూరంగా ఉన్న కాంతానికి వినపడ్డేదు కాబోలు పులుసుగిన్నె పట్టుకొని వంటింట్లోకి వెళ్ళిపోయింది. తల్లికి దగ్గరగానే కూర్చున్న వనజకి వినబడింది కానీ వదినెందుకో వంటింట్లోకి వెళ్ళిందనుకుంది.

కాసేపు చూసిన ముసలావె "వనజా, మీ వదిన ఇంకా పులుసు తేలేదు కే" అంది.

వనజ జవాబివ్వలోగనే హరి "ఎందుకు తేలేదూ, తెచ్చింది. మా అందరికీ వేసింది కూడామా. నువ్వడగందే ఎలా తెలుస్తుంది. నీకేం కావాలో మేమే ఊహించుకోవాలా?" అని హేళనగా అన్నాడు.

ముసలావిడ "నేను అడిగానురా బాబూ" అంది నెమ్మదిగా.

"అవునురా, అడిగింది. నేనూ విన్నాను." అంది వనజ.

అంతలో సుశీల అందుకొని "ఆ! ఆవిడేం అడగక్కర్లేదు. అడక్కపోయినా నాకు తప్పుతుందా. ఆవిడకేం లోటులేదు. మేం చచ్చినట్లు అన్నీ ఆవిడ విస్తట్లో పడేస్తాంగా" అంది చిదరగా.

వనజకి కోపం, దుఃఖం, ఉక్రోషం అన్నీ పెనవేసుకొచ్చాయి. "ఏయ్ సుశీ, నోరు కాస్త సంభాళించుకో. పెద్దంతరం చిన్నంతరం లేకుండా ఏమిటా వేళాకోళం?" అంది గట్టిగా.


అంతలో కాంతమ్మ వచ్చి "ఏమైంది వనజా, నువ్వేం కల్పించుకోకు. నేను చెప్పలే వాళ్ళకీ ఆవిడకి అసలు పడదని." అంది.

"ఏమిటొదినా పడక పోయేది? నువ్వు మాట్లాడే దానికైనా అర్థముండాలి! నువ్విలా వెనకేసుకురాబట్టే అదలా పేట్రేగి పోతోంది. ఆవిడ దీని నాన్నకి తల్లని మర్చి పోతున్నట్లుంది. ఆవిడ ఎన్ని కష్టాలు పడకపోతే మేమింత పెద్దవాళ్ళమయ్యాము. దీనికవన్నీ ఏం తెలుసు? నువ్వీ వాళ్ళని విదిలించినట్లు విదిలిస్తుందా! ఇదేదో సంపాదించి ఆవిడకి పెడుతున్నట్లు, వెధవ విసిరిపాటూ ఇదీను — ఛీ-ఛీ..." అంటూ కోపంగా లేచి వెళ్ళిపోయింది వనజ విస్తరి దగ్గరమండి.

ఇది చూసిన కాంతం కూతురివైపుకి తిరిగి "ఎన్నిసార్లు నీకు చెప్పాను, ఆవిడ విషయం కల్పించుకోవద్దని ఇప్పుడు చూడు, మీ నాన్నకి తెలిస్తే ఎంతగొడవౌతుందో — మనకేదో ఆవిడని చావి, రంపాన పెడుతున్నట్లు — పాడుగోలని" అంటూ విసురుగా వంటింట్లోకి వెళ్ళిపోయింది. సుశీలకూడా అన్నం దగ్గరమండి లేచి పోయింది. తెల్ల బోయి చూస్తున్నారు మిగతా పిల్లలూ, ముసలావిడా.

తల్లి గుర్తు వచ్చి కొంచెం సర్దుకుని వచ్చింది వనజ. తల్లికి తనే వడ్డిద్దామని వంటింట్లోకి పోబోయినదల్లా సుశీల మాటలకు ఆగిపోయింది. "ఏమిటమ్మా, పెద్ద ఈవిడగారికి భయపడాలా నాల్గు రోజులు ఉందామని వచ్చింది కదా, ఇవన్నీ తన కెందుకు? రోజూ అనుభవించేది మనం. అంత ప్రేమైతే తనతో తీసుకెళ్ళమను వాళ్ళమ్మను" చివరన వొక్కురూ హేళనగా అంది.

వనజ ముఖం ఎర్రబడింది. ఏదో అందా మన్నంత ఆవేశాన్ని ఆపుకుని గబగబ శయనతలికి వచ్చేసింది "ఛీ- ఛీ పాడుపిల్ల. దీని నోటికసలు శుద్ధి, బుద్ధి ఉందా?! ఇవతలి వాళ్ళు మనసెంత కష్టపెడుతుందో అన్న ఆలోచనేనా లేకుండా నోటికెంతొస్తే అంత అనేయడమేనా? పైగా ప్రేముంటే అమ్మని తీసకెళ్ళ మంటుందా? ప్రేమ లేక కాదని, పెళ్ళయిన ఆడపిల్లకి పుట్టింటి వారిపై ఎంత ప్రేమున్నా, కష్టాల్లో ఆదుకునే స్వాతంత్ర్యము ఉండదని ఈ మొద్దు కెలా తెలుస్తుంది. అసలింత నిర్లక్ష్యం దీని కెలా వచ్చింది. వదిన వెనకేసుకు రావడం వల్లే కదా! పెద్దావిడని అలా అనకూడదని చెప్పడం పోయి మేమే దాన్నేదో అన్నట్లుగా మాట్లాడతుందా. అందరికోసం ఇన్నాళ్ళూ శ్రమించిన అమ్మ ఓపిక తగ్గేసరికి వింత లోకువై పోయింది. పాపం ఆవిడ్ని మాట లతో చంపుతూ, మర్చి చావకుండా వేళ కింత తిండి పెడ్తారు కాబోలు. అలాంటి జీవితం పగవాళ్ళకైనా వద్దు బాబూ. పెద్దలని గౌరవించాలంటారు. కాని ఎవరు గౌరవిస్తున్నారూ? అయిన వాళ్ళే చీదరించు కుంటారు. ఇది గౌరవించే వయసా?!! ఇంకా నేనిక్కడ ఉండలేను బాబూ. రేపే వెళ్ళిపోవాలి. తర్వాత అమ్మకి బాధ తప్పే టట్లు ఏ ఆశ్రమంలోనో చేర్పించమని అన్నయ్యకి ఉత్తరం రాస్తే సరి. పాపం అక్కడ మామగారు ఒక్కరు ఇంట్లో ఏం అవస్థ పడుతున్నారో ఏమిటో..." వనజ మనసులో పరిపరి విధాల ఆలోచనలు సాగాయి.



అందంచిందే, శుభ్రమైన నల్లని జుట్టుకు అవసరం-కెఎమ్‌పి కొబ్బరినూనె ఇచ్చే సంరక్షణ.

కెఎమ్‌పి కొబ్బరినూనెలో ప్రకృతిలోగల విశిష్టత ఉంది. వెండిలా తెల్లని ప్రతి నూనె చుక్కాగూడా మీ జుట్టుని కుదుళ్ళనుంచి కొనలదాకా పెంపొందిస్తుంది. శీతాకాలంలో చుండ్రును దూరంచేస్తుంది; వేసవిలో, చర్మాన్నీ, జుట్టునూ ఎండనుంచీ, వేడినుంచీ కాపాడుతుంది. దాంతో యిక మీ జుట్టు శుభ్రంగా, తీరుగా, దువ్వుకోడానికి వీలుగా ఉంటుంది. రోజంతా

"కెఎమ్‌పి: నేను అచ్చంగా-సొంతంగా కోరుకునేది."

కె. ఆర్. విజయ




maa KMP 6 TEL A


## అది గౌరవించే వయసా !

మరునాడే ప్రయాణమౌతున్న వనజని శ్యాం ఆశ్చర్యంగా అడిగాడు— "అదేమిటమ్మా, ఇంకా నాల్గురోజు లుండవూ. నిన్ను తీసుకెళ్ళడానికి బావగారు వస్తారు కదా. రాక రాక వచ్చిన దానవు, అప్పుడే ప్రయాణానికేం తొందర ?!"

"లేదన్నయ్యా, నేను వెళ్ళి పోవాలి. నిన్ననే ఆయన దగ్గర నుండి ఉత్తరం వచ్చింది. మామయ్యగారికి ఒంట్లో బాగుండ లేదట. పాపం ఆడతోడు లేదు. ఏం అవస్థ పడుతున్నారో ఏమిటో. నేను వెళ్ళిపోతా నన్నయ్యా" అన్నయ్య నొచ్చుకోకుండా అబద్ధమాడింది.

ఏ ఉత్తరమూ రాలేదని తెలిసిన కాంతమ్మ, పిల్లలు ఏమీ అనలేక అవహా ధుల్లా ఉండిపోయారు.

తల్లి దగ్గరకు వెళ్ళి కాళ్ళకు నమస్కరించి కన్నీళ్ళు పెట్టుకుంది వనజ. "అదేమిటే తల్లీ, ఇంత అర్ధాంతరంగా ప్రయాణమౌతున్నావు? నిన్నదేం మనసులో పెట్టుకోలేదు కదా. నా కలినాటేలే ఇది. ఏమైనా ఎవరికర్మ వాళ్ళనుభవించవలసిందే. నువ్వు దాగురించేం దిగులు పెట్టుకోకు. సరదాగా అన్నయ్య వాళ్ళతో నాల్గు రోజులు ఉండు. అబ్బాయి వచ్చి నిన్నెలాగా తీసుకెళ్తాడు కదా!" అంది ముసలావిడ కూతురి హఠాత్తు ప్రయాణానికి బాధపడుతూ.

"అహా, అదేంకాదమ్మా, నిన్న ఉత్తరం వచ్చింది. అన్నట్టు నీకు చెప్పడం మరచి పోయాను. మామయ్యగారి ఆరోగ్యం సరిగా లేదుట నేను వెళ్ళకపోతే వీలా చెప్పు" అంది.

"అయ్యో, అలాగుటే అమ్మా! అయితే వెళ్ళాలిలే. మళ్ళీ ఎప్పుడొస్తావో ఏమో. ఈసారి అబ్బాయినో కలిసిరా. మళ్ళీ వచ్చినప్పుడు శుభవార్తతో రావాలి సుమా. మీ మామగారికి ముసలి వయసులో తోడుగా మనవడుండొద్దూ. అన్నట్టు మీ మామగారి ఆరోగ్యం సంగతి వెళ్ళగానే ఉత్తరం వ్రాయి." ఆప్యాయంగా కూతురి తల నిమిరింది.

"అలాగేలేమ్మా. వస్తాను. నీ ఆరోగ్యం జాగ్రత్త. వాళ్ళ మాట అసలు విన్పించుకోకు. పిల్లలకేం చెప్పకు. పెద్ద

# జలుబులు, ఫ్లూను గూర్చిన ముఖ్య విషయాలు మరియు ఈ వ్యాధులను ఎదుర్కొను విధములు



*"జలుబు, ఫ్లూ వల్ల వచ్చే బాధలనుంచి వెంటనే ఉపశమనం యివ్వటంలో అనాసిన్ ఎంతో సహాయపడుతుంది" అంటున్నారు నథాలియా డిసోజా.*

**ఏటివలన జలుబులు ఫ్లూ వస్తాయి?**

జలుబులు, ఫ్లూగల మనుష్యుల నుండి గాలిలో కొనిపోబడు విషపు నీటి (వైరస్) తుంపరుల వలన జలుబులు, ఫ్లూ వస్తాయి. మామూలుగా ఈ వైరస్‌లను ఎదిరించు శక్తి మీ శరీరమునకు ఉన్నది. అయితే, అతి ప్రయాస లేక పోషణ లోపము వలన మీ శరీరము బలహీనమై, రోగమును అడ్డుకొనే దాని శక్తి తగ్గి పోతుంది.

**వాటి లక్షణాలు ఏమిటి?**

తలభారము, తలనొప్పి, కారెడు ముక్కుతో జలుబు ఆరంభిస్తుంది, వణకుట, బాధ మరియు చెమట పోయుట, సాధారణంగా ఫ్లూతో వస్తాయి. దగ్గు, గొంతునొప్పి, ఒడలంతా నొప్పులు, ఆకలి లేమి మరియు అలుపు కూడ ఉండవచ్చును.

**అది చిక్కులను దారి తీయవచ్చునా?**


వెంటనే నివారించకపోతే ఫ్లూ, న్యుమోనియా మరియు శ్వాస మార్గము పైభాగములో రోగ సంక్రమణకు దారి తీయవచ్చును.

**అనాసిన్ ఎలా సహాయ పడుతుంది?**

అనాసిన్ జలుబులు మరియు ఫ్లూ బాధలనుంచి ఉపశమనం కలిగిస్తుంది. అనాసిన్ బలీయమైనది—అది ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థం కలిగియున్నది. అనాసిన్ లక్షలాది ప్రజలకు విశ్వసనీయమైనది. డాక్టర్లు ఇచ్చే విశ్వసనీయమైన ప్రిస్క్రిప్షన్ లాగా అది మందుల మిశ్రమం. జలుబు, ఫ్లూల యొక్క హెచ్చరిక లక్షణాలు కనిపించగానే, అనాసిన్ కొంచెం నీళ్ళతో రోజులో నాలుగు సార్లు తీసుకోండి.

**మీరు ఇంకా ఏమి చేయాలి?**

- మరగబెట్టిన నీరు, నారింజ లేదా బత్తాయి పండు రసం లాంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తాగండి.
- పుష్టికరమైన ఆహారాలను తినండి.
- తగినంత విశ్రాంతి తీసుకోండి.
- అంటిసెప్టిక్ ద్రవముతో లేక ఉప్పు నీళ్ళతో గొంతుకు పుక్కిలి పట్టండి.



శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన
మేనర్స్
అనాసిన్*

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి
జెఫ్రీ మేనర్స్ వారి అనాసిన్ విభాగం నుంచి

* Regd. TM

A24-6/79


## అది గౌరవించే వయసా?

వాళయ్యారు. వాళ పనులు వాళ్ళు చేసుకుంటారులే. వెళ్ళొస్తానమ్మా" తల్లి భుజంమీద చేయివేసి తల్లికేసి ప్రేమగా చూస్తూ అంది వనజ.

"నా గురించి నువ్వేం బెంగపడకని చెప్పానా, నాకేం పర్వాలేదు. నేను బాగానే ఉంటాలే...ఉండమ్మా, నేనూ గుమ్మం వరకూ వస్తాను" అంటూ లేచింది ముసలామె.

తల్లితో కలిసి వీధిగుమ్మం వరకూ వచ్చింది వనజ. "కాంతం, అమ్మాయికి చీర తెచ్చారుటే. పసుపు కుంకం ఇచ్చావా" మామూలు ధోరణిలో అడిగింది మళ్ళీ ఆవిడ. "ఆఁ" అంది నోరు పెగలని కాంతం.

మళ్ళీ వనజ దగ్గరకొచ్చి "వనజా, నువ్విలా అనుకోని ప్రయాణం చేయడం నాకేం బాగుండలేదు. వెళ్ళగానే ఉత్తరం వ్రాయి" అంది

"అవునే అమ్మాయి, ఉత్తరాలు వ్రాస్తూండు. అవి చూస్తే నిన్ను చూసినట్టే ఉంటుంది' అంది ముసలామె.

"ఇదిగో వనజా, ఈ నూలేభై పెట్టి చీర కొనుక్కో. నువ్వింకా ఉంటావను కున్నాను. కొనడం పడనేలేదు. వెళగానే మీ మామగారి కెలా ఉందో వ్రాయి. జాగ్రత్తగా వెళ్ళు. స్టేషన్ దగ్గరనుండి మీ ఇంటికి వెళ్ళగలవుగా. ఏమిటో అనుకోని ప్రయాణం. ఒక్కదానివీ వెళ్ళడం" ఆప్యాయంగా అన్నాడు విశ్వం.

"వెళ్ళగలనులే, కానీ. ఎందుకన్నయ్యా ఈ డబ్బిప్పుడు..." ముభావంగా అంది వనజ.

"ఆఁ, అలా అనకూడదే అమ్మాయి. 'ఏడుగురు అన్నదమ్ములకు పుట్టనోస్తిని దేవా' అన్నారు. వాళ్ళకిచ్చే బాధ్యతా ఉంది. నీకు తీసుకునే హక్కూ ఉంది. అడిగి తీసుకోవాలసలు తెలుసా. తీసుకో అమ్మా" అంది ప్రేమగా కూతురితో ముసలావిడ.

"అమ్మకి అన్నీ చెప్పే అలవాటూ మానదు. వాళ్ళు వినుకోకా మానరు. హు, ఏమిటో ఆ వయసు ?!!" అనుకుంటూ రిక్షాదగ్గరకు నడిచింది వనజ